NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

సోమవారం

3-2-2025





## అధిక లోడు వలన మధ్యలో ఆగిన లిఫ్ట్



**మార్కాపురం , ఫిబ్రవరి 2, నీలగిరి వార్త :**

స్థానిక మార్కాపురం రైల్వే స్టేషన్ నందు గల లిఫ్ట్ లో అధికంగా ప్రయాణికులు ఉండడం వలన లిఫ్ట్ మధ్యలో ఆగిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఎట్టకేలకు మోరాయించిన లిఫ్ట్ లోని భక్తులను ఆర్పిఎఫ్ సిబ్బంది కాపాడారు.ఆర్పిఎఫ్ సిబ్బందికి భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి దైవ దర్శనానికి వెళ్లి మార్కాపురం రైల్వే స్టేషన్ తెల్లవారుజామున 4.15 నిమిషములకు ట్రైన్ దిగి రైల్వే స్టేషన్లో ఉన్న లిఫ్ట్ ఎక్కడంతో ఎక్కువ మంది లిఫ్టులో ఉండటం వల్ల అధిక లోడు కారణంగా లిఫ్ట్ మొరాయించింది. లిఫ్ట్ లో ఉన్న 14 మంది భక్తులు మూడు గంటల పాటు నరకయాతన అనుభవించారు. సమాచారం అందుకున్న ఆర్పిఎఫ్ ఎస్ఐ వెంకటేశ్వరరావు తన సిబ్బందితో తీవ్రంగా శ్రమించి7 గంటల సమయానికి భక్తులను లిఫ్ట్ పై నుంచి బయటకు తీయగలిగారు. భక్తుల కోసం తీవ్రంగా శ్రమించి వారి ప్రాణాలను కాపాడిన ఆర్ పి ఎఫ్ సిబ్బందికి ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు..

## భారత విశ్వ విజేతగా మహిళ భారత జట్టు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**

భారత్ విశ్వ విజేతగా అవతరించింది. అండర్ 19 మహిళల టీ20 ప్రపంచకప్ ఫైనల్ లో టీమిండియా ఘన విజయం సాధించింది. 9 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా ను చిత్తు చేసి విశ్వ విజేతగా ఆవిర్భవించింది. తద్వారా వరుసగా రెండవ %ఖ%-19 మహిళల ప్రపంచ కప్ ను గెలుచుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 83 పరుగులకే కుప్పకూలింది. ఈ లక్ష్యాన్ని టీమిండియా 11.2 ఓవర్లలో 1 వికెట్ కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఈ మ్యాచ్ లో తెలంగాణ అమ్మాయి ఓపెనర్ గొంగడి త్రిష ఆల్ రౌండ్ ప్రతిభ చాటింది. మొదట బౌలింగ్ లో మూడు వికెట్లు పడగొట్టిన ఈ తెలుగు తేజం ఆ తర్వాత బ్యాటింగ్ లోనూ సత్తా చాటింది. 44 పరుగులతో నాటౌట్ గా నిలిచి భారత విజయంలో కీలక పాత్ర పోషించింది. ప్రపంచకప్ విజయంతో టీమ్ ఇండియా కొత్త సంవత్సరాన్ని అద్భుతంగా ప్రారంభించింది. వరుసగా రెండో ప్రపంచకప్ విజయం తర్వాత అండర్-19 మహిళల టీమ్ ఇండియాకు సోషల్ మీడియాలో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. 2023లో షఫాలీ వర్మ నాయకత్వంలో టీమ్ ఇండియా మొదటి అండర్ 19 మహిళల %ట%20 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. ఇప్పుడు మరోసారి ప్రపంచకప్ ట్రోఫీ ని గెల్చుకుని భారత అమ్మాయిలు చరిత్ర సృష్టించారు.

## ఫాజుల్ నగర్ జలశయానికి చేరిన ఎల్లంపల్లి జలాలు

### ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామంలోని ఫాజుల్ నగర్ రిజర్వాయర్ ఎల్లంపల్లి నీటితో నింపడంతో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఎల్లంపల్లి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రభుత్వ విప్ శ్రీనివాస్ మాట్లాడుతూ సరిగ్గా పదిరోజుల క్రితం ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాల ప్రారంభం కోసం ఉత్తమ్ కుమార్ రెడ్డి పొన్నం ప్రభాకర్ రుద్రంగి మండల కేంద్రానికి వచ్చిన రోజు ఈ ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలు రైతుల ఇబ్బందులు తెలిసిన వాడిగా రైతులకు నీటి విడుదల చేయాలి కోరడం జరిగింది వేసవి కాలం ప్రారంభం కాకముందే శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి మోటార్ ఆన్ చేసి నీటిని దిగువకు విడుదల చేయడం జరుగుతుంది రైతుల బోర్ బావులు బావులు పొలాలు భూగర్భ జలాలు ఎండిపోకుండా ముందస్తుగా నీటి విడుదల చేయడం జరుగుతుంది ఆయా గ్రామాల్లో చెరువులు కుంటలు నింపడం జరుగుతుంది గతంలో రైతులు రోడ్డు ఎక్కితేనే నీరు విడుదల చేసే పరిస్థితి ఉండేది.

రైతులకు రానున్న రోజుల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే నీరు విడుదల చేయడం జరిగింది గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన మొదటి సంవత్సరంలో రైతులు అడగకుండానే నీటిని విడుదల చేయడం జరిగింది పది రోజుల క్రితం మోటర్ అన్ చేయడం జరిగింది ఫాజుల్ నగర్ చెరువు నేడు నిండి దిగువన మల్యాల రుద్రంగి చెరువులకు నీళ్లు విడుదల చేయడం జరుగుతుంది ఆనాడు పడవుబడ్డ మరిపల్లి రిజర్వాయర్ ఊర చెరువు లచ్చంపేట తండా రిజర్వాయర్ కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ నిర్మాణం చేయాలని అనేక అనేక ఆందోళనలు చేశాం నేడు మీ బిడ్డగా మీరు అవకాశం ఇవ్వడంతో నేడు మరిపల్లి రిజర్వాయర్ కలికోట సూరమ్మ చెరువు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి రైతుల ప్రయోజనాలు కోసం పడవు పడ్డా ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం రైతులకు 13 నెలల్లో 61 వేల కోట్ల పై చిలుకు వివిధ రూపాలలో అందజేయడం జరిగింది రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ వడగల వాన వల్ల నష్టపోయిన రైతులకు 10 వేలు ఆర్థిక సహాయం రైతు బీమా వంటివి చేపట్టడం జరిగింది గతంలో రైతులు కొనుగోలు కేంద్రాల్లో పడిగాపులు కాసే పరిస్థితి ఉండేది నేడు అలా లేదు తేమ శాతం రాగానే కొనుగోలు చేయడం జరుగుతుంది రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉంటుంది గతంలో లాగా నలపై కిలోల సంచికి 4 కిలోల దోపిడీ లేకుండా కొనుగోలు చేయడం జరుగుతుంది మన ప్రాంతంలో లొంక చెరువు ఆశిరెడ్డి పల్లె కొత్త చెరవు సనుగుల ఎర్ర చెరువు పటేల్ చెరువులకు నీటిని అనుసంధానం చేయడం జరుగుతుంది..తద్వారా మన ప్రాంతంలో భూగర్భ జలాలు పెరిగి త్రాగునీటికి సాగునీటికి ఇలాంటి ఇబ్బంది తలెత్తకుండా ఉంటుంది అని తెలిపారు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు మాజీ ఎంపిటిసి రంగు వెంకటేష్ మాజీ సర్పంచులు సోయినేని కర్ణాకర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు సంఘ స్వామి కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అంబరాలంటిన కమలా కాలేజీ ఫేర్‌వెల్ డే సంబరాలు

### అలరించిన విద్యార్థుల నృత్యాలు





**మార్కాపురం రూరల్, ఫిబ్రవరి 2, నీలగిరి వార్త :**

స్థానిక మార్కాపురం పట్టణం లోని కమలా జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ దేసు సుధాకర్ అధ్యక్షతన, వైస్ ప్రిన్సిపాల్ బద్వేలి వెంకట శేషులు పర్యవేక్షణ లో ఫేర్ వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కమలా కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం పి పుల్లయ్య, కమలా విద్యా సంస్థల ఏ ఓ రామడుగు సుధాకర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుధాకర్ మాట్లాడుతూ క్రమశిక్షణ, నిబద్ధత, నిరంతర సాధన అలవర్చు కుంటే చదువు అయిన, వ్యాపారం అయిన మరే ఇతర రంగాలలో నైనా ఆకాశమంత ఎత్తులో ఉంటామని పలు ఉదాహరణలతో వివరించారు.ఎం పి పుల్లయ్య మాట్లాడుతూ వివేకానందుని ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని పేర్కొన్నారు. ఏ ఓ మాట్లాడుతూ ఇంటర్ తరువాత ఉండే కోర్సుల ద్వారా మన భవిష్యత్ కేరిర్ ఆధారపడి ఉంటుందని లక్షం కోసం కష్టపడాలని సూచించారు. అర్థశాస్త్ర అధ్యాపకులు బాలాజీ నాయక్, శ్యాం బాబులు మాట్లాడుతూ సంస్థ పెట్టినప్పటి నుంచి 15 బ్యాచ్ లు బయటికి వెళ్లారని ఇది మాకు కొత్త కాదని కాకపోతే ఒక మాట ప్రతిసారి చెపుతుంటామని అన్నారు. కేవలం మీ భవిష్యత్ దృష్టిలో పెట్టుకుని మాత్రమే ఎప్పుడైనా మందలించి ఉంటామని మీరు మా పిల్లలతో సమానమని మీ మీద ఎటువంటి ఉద్దేశాలు ఉండవని తెలిపారు. శ్యాంబాబు మాట్లాడుతూ మనిషి జీవితం తెల్లకాగితం లాంటిది అని ఎవరి సినిమాకు వారే హీరో, హీరోయిన్ అని మన రాత మనమే రాసుకుంటామని తెలిపారు. ఆ కాగితం మీద రాతను బట్టి ఆది బీరువాలో ఉండాలో, చెత్త బుట్టలో ఉండాలో ఆధార పడి ఉం టుం దన్నారు. విద్యార్థిని విద్యార్థుల సంస్కృతిక నృత్యాలు అం దరిని ఆకట్టుకున్నాయి. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది కార్యక్రమం అమాంతం నిలబడి ఎక్కడ ఎటువంటి చిన్న ఇబ్బం ది కలుగకుండా ఆర్గనైస్ చేసారని ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ స్టాఫ్ అందరికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కోట్లాది ప్రజల అభిమానం కంటే పద్మ అవార్డు గొప్పదా? జంపన్న




**ఫిబ్రవరి 2 నీలగిరి వార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ నుండి గద్దర్ తో పాటుగా ఐదుగురికి పద్మ అవార్డులు ఇవ్వాలని పద్మ కమిటీకి సిఫారసు చేయగా , కేంద్ర ప్రభుత్వం ఇందులో ఏ ఒక్కరికి ఇవ్వకపోవడాన్ని ప్రాంతీయ రాజకీయ వివక్షగా తెలంగాణ ముఖ్యమంత్రి తీవ్రంగా విమర్శించినాడు .దానికి కౌంటర్ గా బిజెపి కేంద్ర మంత్రి బిజెపి నాయకుడు బండి సంజయ్ గద్దర్ వామపక్ష వాది అని అనేకమందిని చంపడానికి కారకుడు అంటూ తీవ్రమైన విమర్శలు కొనసాగించడంతో పద్మ పతకాలపై తీవ్రమైన రాజకీయ వివాదానికి కారణమైంది.

**పద్మ అవార్డుల నేపథ్యం**

గణతంత్ర దినం సందర్భంగా ప్రతి ఏటా భారతరత్న , పద్మ విభూషణ్ పద్మభూషణ్ పద్మశ్రీ అవార్డులను 1954 నుండి కేంద్ర ప్రభుత్వాలు వివిధ రంగాలలో పనిచేస్తున్న నిపుణులకు కళాకారులకు సాహితీవేత్తలకు ప్రకటిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు ఎంపీలు గవర్నరులు , గత అవార్డు గ్రహీతలు మొదలైన వారి సిఫారసులను ప్రధానమంత్రి అధ్యక్షతన కలిగిన పద్మ అవార్డుల కమిటీ నిర్ణయం ప్రకారంగా ఈ అవార్డులను ప్రకటిస్తున్నారు. వివక్ష , పక్షపాతం, వ్యక్తిగత ద్వేషం, రాజకీయ ప్రభావాలు లేకుండా అన్ని ప్రాంతాలకు అన్ని వర్గాలకు సమన్యాయము చేసే దృష్టితో పారదర్శకంగా నిష్పక్షపాతంగా అవార్డులు ఇవ్వాలని పద్మ అవార్డుల నిబంధనలు ఉన్నాయి.

**అవార్డులు ఎవరికి ఇస్తారు?**

కేంద్ర ప్రభుత్వానికి అనుకూలమైన వారికి , ఇతర రాజకీయ పార్టీ లతో క్రియాశీలంగా లేకుండా తటస్థంగా ఉండే నిష్ణాతులకు అవార్డులు ఇస్తారు. తటస్థులు తమకు అనుకూలమైన పాత్ర నిర్వహించడానికి సిద్ధం చేసుకోవడంలో భాగంగా కొందరికి అవార్డులు ఇస్తారు.

పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా రాజ్య అణిచివేతకు వ్యతిరేకంగా సమానత్వం కోసం ప్రజాస్వామ్యం కోసం పోరాడే కవులు కళాకారులు గాయకులు కమ్యూనిస్టు విప్లవకారులకు బూర్జువా ప్రభుత్వాలు అవార్డులు ఇవ్వలేవు.

పెట్టుబడి దారి వ్యవస్థకు మద్దతు చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడే వారికి సైతం పద్మ అవార్డులు రావు. ఎప్పుడో ఒకసారి ఎవరో ఒకరికి అవార్డు ఇచ్చినప్పటికీ వాటికి ఉండే ప్రత్యేక కారణాలు వేరే వుంటాయి.

**అవార్డులు కమ్యూనిస్టులు తీసుకుంటారా?**

కమ్యూనిస్టులు నిస్వార్థమైన త్యాగపూరితమైన కృషితో సమానత్వం కోసం ప్రజాస్వామ్యం కోసం ప్రజలను చైతన్యవంతం చేసేవారు. కమ్యూనిస్టులు అవార్డుల కోసం పేరు ప్రతిష్టల కోసం వెంపర్లాడేవారు కాదు. ప్రజల కోసం తమ ఆస్తులను కుటుంబాలను ప్రాణాలను లెక్క చేయని వారు.వ్యవస్థకు వ్యతిరేకంగా రాజ్యానికి వ్యతిరేకంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడే కవులు కళాకారులు గాయకులు రాజకీయ నాయకులు ప్రభుత్వము ఇచ్చే అవార్డులను స్వీకరించలేరు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతూ ప్రభుత్వం ఇచ్చే అవార్డులను తీసుకోవడం అంటే హీనంగా భావిస్తారు. గద్దర్ తనకు రెండు దఫాలుగా నంది అవార్డు ప్రకటిస్తే తిరస్కరించడమే దానికి నిదర్శనం.

ఒరేయ్ రిక్షా సినిమాల్లో “మల్లెతీగకు పందిరి ఓలే” ,జై బోలో తెలంగాణ చిత్రంలో “పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా” అనే పాటకు గతంలో గద్దర్ కు ప్రభుత్వం నంది అవార్డు ప్రకటించింది. రాజ్యానికి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడే గద్దర్ తన సైద్ధాంతిక రాజకీయ అభిప్రాయాలకు అనుగుణంగా ఈ అవార్డును తిరస్కరించినాడు.

**అవార్డులపై విమర్శలు**

ప్రతి సందర్భంలో అవార్డుల పంపిణీ వివక్ష ,పక్షపాతం ,ద్వేషం ఉన్న చరిత్రనే మనం గమనించగలం. భారత ప్రజల మెజారిటీ ఆకాంక్షలు కానీ వివిధ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు గాని నిర్లక్ష్యానికి గురవుతున్నవి. పెట్టుబడి దారి వర్గ వివక్ష, బ్రాహ్మణవాద అగ్రకుల వివక్ష, ప్రాంతీయ వివక్ష, పితృ స్వామిక వివక్ష కొనసాగుతున్న విషయం చరిత్ర నిండా ఉన్నాయి.

**ఎవరు హంతకులు?**

పోలీసులను బిజెపి నాయకులను గద్దర్ చంపినాడని, అవార్డు ఇవ్వమని, కేంద్రమంత్రి అయిన బిజెపి నాయకుడు ప్రజా గాయకుడు గద్దర్ పై విద్వేషపూరిత వ్యాఖ్యలు వారి దోపిడి పాలక వర్గ స్వభావాన్ని బహిర్గతపరిచింది. బిజెపి నాయకుని వ్యాఖ్యలను ప్రజలు తీవ్రంగాఖండిస్తున్నారు

శ్రమ దోపిడి , మార్కెట్ దోపిడీ, మానవ వనరుల దోపిడీ, అవినీతి, భూకబ్జాలు, కులమత ఘర్షణలతో మారణ కాండను కొనసాగించే వారిని, అత్యాచారాలు గుండాయిజం కొనసాగించే వారిని, చట్టసభలలో అధికారం చలాయిస్తూ ఉండేవారిని , నియంతృత్వం ఫాసిజం అమలు చేసే వారిని ప్రశ్నిస్తే హింసవాదులుగా తాము గొప్ప శాంతి దూతలుగా చెప్పుకోవడం సిగ్గుచేటైన విషయం. భూస్వాముల పెట్టుబడిదారుల దోపిడీకి వ్యతిరేకంగా గద్దర్ 50 సంవత్సరాల పైగా ప్రజలను చైతన్యవంతం చేస్తున్నాడు. ఆ చైతన్యంలో శ్రామిక వర్గ రాజ్యాధికారం కోసం పోరాడాలని బహిరంగంగా అన్ని సందర్భాలలో ప్రకటించిన విషయం రాజ్యాంగబద్ధమైన విషయమే తప్ప రాజ్యాంగానికి భిన్నమైనది కాదు.

**హిమాలయానికి గడ్డి పోసకు పోలికా?**

గద్దర్ మరణించిన సందర్భంగా తెలుగు సమాజం యావత్తు ఒక్కటై నివాళి అర్పించిన విషయం, సుమారు రెండు నెలలుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రతి జిల్లాలో అనేక గ్రామాల్లో గద్దర్ స్మారక సభలు జరగడం భారత చరిత్రలోనే ఇప్పటివరకు ఏ ప్రజా నాయకునికి అలాంటి నివాళి సభలు జరగలేదు. గద్దర్ పై అనేకమంది కవులు కళాకారులు రచయితలు వ్యాసాలు కవితలు విస్తారంగా రాసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. గద్దర్ అమరత్వంపై వచ్చిన ప్రజాస్పందన 10% కూడా బూర్జువా పార్టీల నాయకులు చనిపోయినప్పుడు జరగలేదు .

గద్దర్ అమరుడైన తర్వాత ప్రధానమంత్రి మొదలుకొని వివిధ ముఖ్యమంత్రులు ,గవర్నర్లు, ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు, అన్ని పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, వివిధ మతాధిపతులు గద్దర్‌కు నివాళి అర్పించినారు .గద్దర్ మృతదేహాన్ని సందర్శించినారు .గద్దర్ స్మారక స్థూపాన్ని సందర్శించినారు. గద్దర్ అమరత్వంపై అనేకమంది తమ స్పందనను ప్రకటించినారు.హిమాలయం వంటి గద్దర్ కు గడ్డి పోస లాంటి పద్మ అవార్డు ఇవ్వకపోవడంపై హీనమైన ద్వేషపూరిత ప్రకటన చేయడం ప్రజలు అసహ్యించుకుంటున్నారు.

**గద్దర్ గానం ఎల్లప్పుడూ శ్రామిక వర్గ గీతమే.**

50 సంవత్సరాలుగా సాగిన గద్దర్ ఆట , పాట ఏ ఒక్క కులానికి ఏ ఒక్క మతానికి పరిమితమైంది కాదు . భారతదేశంలోని అన్ని వర్గాల అన్ని రంగాల ప్రజల కోసం పాడినాడు. గద్దర్ పాటల్లో నిరంతరం ప్రజల ఆవేదన ప్రజల బాధలు ప్రజల కష్టాలు ఆ కష్టాలకు గల కారణాలను గుర్తింపు చేస్తూ హక్కుల కోసం, సమానత్వం కోసం, శ్రామిక వర్గ రాజ్యాధికారం సంఘటితంగా పోరాడాలని చెప్పడమే గద్దర్ సాహిత్య సారం.గద్దర్ సాహిత్యం సృజించని రంగము లేదు గద్దర్ శ్రామిక వర్గ విశ్వ సాహిత్యం సృష్టించి విశ్వ గాయకుడిగా మారినాడు.భారతదేశంలో దోపిడి ఉన్నంతవరకు ,అవినీతి ఉన్నంతవరకు, అన్యాయాలు ఉన్నంతవరకు, అణచివేత ఉన్నంతవరకు గద్దర్ పాట గద్దర్ ఆట శ్రామిక వర్గం రాజ్యాధికార చైతన్య గీతిక గానే ఉంటుంది. అని చెప్పుకోవచ్చు.

## నేర నియంత్రణ, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల కట్టడికి గట్టిచర్యలు తీసుకోవాలి






### గుంటూరు రేంజ్ ఐ జి త్రిపాఠి

**మార్కాపురం, ఫిబ్రవరి 2, ఆదివారంనీలగిరి వార్త:**

వార్షిక తనిఖీలలో భాగంగా గుంటూరు రేంజ్ ఐ.జి త్రిపాఠీ అదివారం మార్కాపురం డిఎస్పీ ఆఫీస్ ను తనిఖీ చేసినారు. ఈ తనిఖీలలో సబ్ డివిజన్ కార్యాలయ అన్నీ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎస్సీ /ఎస్టీ , పోక్సో కేసులు, క్రైమ్ రిజిస్టర్స్, జీసీర్ రిజిస్టర్స్, మంత్లీ రివ్యూ ఫైల్స్, ఓయి మరియు ఇతర రికార్డ్స్ లను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు తెలియచేసినారు. ముందుగా ప్రకాశం జిల్లా 56వ అవతరణ దినోత్సవం సందర్భంగా డిఎస్పీ కార్యాలయంలో గుంటూరు రేంజ్ ఐ.జి త్రిపాఠి, ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనముగా నివాళులు అర్పించారు. సబ్ డివిజన్ పరిధిలో నెలకొన్న పరిస్థితులు, నేరాలు మరియు శాంతి భద్రతల అంశాలపై మార్కాపురం డీఎస్పీ నాగరాజుతో క్షుణ్ణంగా చర్చించారు. గతంలో నమోదు చేసిన కేసులు, వాటిపై చేసిన దర్యాప్తు, విచారణ స్థితిగతుల గురించి పోలీస్ అధికారులను అడిగారు. పెండింగ్ కేసుల దర్యాప్తు, పురోగతి అడిగి తెలుసుకున్నారు. గ్రేవ్/నాన్ గ్రేవ్ కేసులను క్వాలిటీ ఆఫ్ ఇన్విస్టిగేషన్ తో ఛేదించి నిందితులకు తప్పనిసరిగా శిక్షింపడేలా చేయాలని, ఒక నిర్దిష్ట ప్లాన్ ఆఫ్ యాక్షన్‌తో పెండింగ్ కేసులను తగ్గించాలని, పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పెట్టి కేసులను నమోదు చేయాలని, రిపీటెడ్ అఫెండర్స్ పై, భూకబ్జాదారులపై నిఘా ఉంచాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణకు విజబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పై దృష్టి సారించాలని, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఐజి ఆదేశించారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి, సైబర్ నేరాలపై ప్రజలు మరియు విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మెలుగుతూ వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని, విధి నిర్వహణలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ ప్రజలకు మెరుగైన పోలీసింగ్ సేవలందించాలని, పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించేలా కృషి చెయ్యాలని సూచించారు. గుంటూరు ఐజి వెంట మార్కాపురం డిఎస్పీ యు.నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, సబ్ డివిజన్ సిఐలు సుబ్బారావు, మల్లికార్జున, రామకోటయ్య, సురేష్, ప్రభాకర్ రావు, ఎస్సైలు మరియు సిబ్బంది ఉన్నారు.

# చలో హైదరాబాద్ ఎస్సీ వర్గీకరణ పోస్టర్‌ను ఆవిష్కరించిన నద్దునూరి రఘు మాదిగ



కూకట్ పల్లి ఫిబ్రవరి 2 నీలగిరి వార్త
ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ల గ్రామంలో చలో హైదరాబాద్ ఎస్సీ వర్గీకరణ కొరకు లక్ష డప్పులు వేల గొంతులు భారీ బహిరంగ సభ లక్షలాదిగా మాదిగలు తరలిరావాలని నీరుకుళ్ళ లో పోస్టర్ ఆవిష్కరించిన ఆత్మకూర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నద్దునూరి రఘు ఈ సందర్భంగా రఘు మాదిగ మాట్లాడుతూ మాదిగల ఆత్మగౌరవం కోసం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగే లక్ష డబ్బులు వేల గొంతుకలు భారీ బహిరంగ సభ ప్రతి మాదిగ డప్పు వేసుకొని వచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఎం ఈ ఎఫ్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు హర్షంస్వామి మాదిగ అంబేద్కర్ యూత్ అధ్యక్షులు హర్షం రాజుకర్ మాదిగ ఉమ్మడి వరంగల్ జిల్లా డప్పు కళాకారుల ప్రధాన కార్యదర్శి హర్షం దశరథం మాదిగ హర్షం స్వామి మాదిగ ఆత్మకూరు మండల కార్యదర్శి హర్షం సాగర్ మాదిగ హర్షం పాపయ్య,మాదిగ ఈరెల్లి రాజకుమార్ మాదిగహర్షం కృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ పై నిరసన తెలిపిన కాంగ్రెస్ నాయకులు



శేరిలింగంపల్లి నీలగిరి వార్త
కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పై వివక్ష చూపి నిధుల కేటాయింపు లో అన్యాయం చేసినందుకు నిరసనగా ఆదివారం నాడు సాయంత్రం 4 గంటలకు ట్యాంక్ బ్యాండ్ పై ఉన్న అంబేత్కర్ విగ్రహం వద్ద టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ .మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడం కోసం శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీష్ గౌడ్ పిలుపుమేరకు, శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ , కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, నాయకురాలు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ తదితరులు పాల్గొన్నారు.

# గరుడానగర్ కాలనీ నూతన కమిటీ అధ్యక్షుడిగా బోడ యాదగిరి గౌడ్



హయత్ నగర్ నీలగిరి వార్త (ఫిబ్రవరి2):
హయత్ నగర్ డివిజన్ పరిధిలోని గరుడానగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా బోడ బిక్షపతి గౌడ్ ఎన్నికైనట్లు ఓ ప్రకటనలో తెలిపారు. కాలనీ నూతన కమిటీ ఉపాధ్యక్షుడిగా సిహెచ్.గాలయ్య,ప్రధాన కార్యదర్శిగా పెరుమాళ్ళ ఉపేందర్,కోశాధికారిగా కె. లక్ష్మీ నారాయణ, గౌరవాధ్యక్షులుగా పి.రంగారెడ్డి,కార్యదర్శిగా ఆర్. గణేష్ ,గౌరవ సలహాదారులుగా వి.రామాచారి,కమిటీ సభ్యులుగా బి. రాజు, ఎం.అంజలయ్య, ఈ తిరుపతి, యన్ . రామారావు ,కె అజయ్ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడు బోడ.యాదగిరి గౌడ్ మాట్లాడుతూ కాలనీ సంక్షేమాభివృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తానని తెలిపారు. తనకు పదవీ బాధ్యతలు అప్పగించిన కాలనీ వాసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



హయత్ నగర్ నీలగిరి వార్త (ఫిబ్రవరి 2):
తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు అదివారం ఫిల్మ్ నగర్ లోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో ఉరుమడ్ల గ్రామానికి చెందిన గుత్తా అభిమానులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేయించి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో హయత్ నగర్ డివిజన్ పరమేశ్వర కాలనీ అధ్యక్షుడు సుంకరి వెంకన్న గౌడ్ క్రాంతి గౌడ్, ఉయ్యాల నరేష్ గౌడ్, సుంకరి కిరణ్, ఉపేందర్, అయిత రాజు సాయి, ప్రభాకర్ ,బోయ సాయి, పాకాల మధు, గుత్తా తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదాల సంఘం 2025 రాష్ట్ర క్యాలెండర్ ఆవిష్కరణ

శేరిలింగంపల్లి నీలగిరి వార్త
హైదరాబాద్ రాంనగర్‌లో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం 2025 నూతన క్యాలెండర్ అఖిల భారత యాదవ సంఘం జాతీయ కౌన్సిల్ మెంబర్ సందన వేణి మహేంద్రనాథ్ యాదవ్ సంఘం తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ రాష్ట్ర సలహాదారి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తెలంగాణ రాష్ట్ర పంచాయతీ సర్పంచుల సంఘం వ్యవస్థాపకులు సౌధాని బుమన్న యాదవ్ ఆధ్వర్యంలో రాంనగర్‌లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ నివాసంలో ఆయన చేతుల మీదుగా ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ చేసి అనంతరం గొర్రె కాపరుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం దృష్టికి గొల్ల కురుమలకు సమస్యలు తీసుకువెళ్లి తగిన న్యాయం చేయాలని వినతి పత్రం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 19 శాతం ఉన్న గొల్ల కురుమలకు రాజకీయ రంగంలో రిజర్వేషన్లు ఇవ్వాలని ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ కార్పొరేషన్ చైర్మన్లు నామినేటెడ్ పోస్టులు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు మల్లన్న దేవాలయాలకు చైర్మన్లుగా నియమించాలని గొర్రె కాపరులకు ప్రమాదవశాస్తూ మరణిస్తే జీవిత బీమా ద్వారా కుటుంబానికి 10 లక్షలు ఇవ్వాలని 80% సబ్సిడీ ద్వారా ఎన్సీడీసీ నాబార్డ్స్ ద్వారా ప్రతి బడ్జెట్లో 5000 కోట్లు మంజూరు చేయాలని మినీ



పాల డైరీలు ఇవ్వాలని పిడుగుపాటుకు చనిపోయిన గొర్రెలకు ఇన్సూరెన్స్ ద్వారా నష్టపరిహారం ప్రతి జీవానికి 5000 అందించాలని చదువుకున్న గొల్ల కురుమ యువతి యువకులకు పశుసంవర్ధక శాఖలో ఉద్యోగ అవకాశాలు కలిపించలని అడవీలో పాడి పశువులు మేపుకొనుటకు అడవిలో హక్కును కల్పించాలని ప్రతి మండలంలో వారసంత ఏర్పాటు చేసి కమ్యూనిటీ హాల్లకి నిధులుకేటాయించాలని ప్రతి జిల్లాకు ఒక మాంస విక్రియ మార్కెట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షులు అందెల కుమార్ యాదవ్ బెల్లంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు బోయిని తిరుపతి యాదవ్ బెల్లంపల్లి మండల మంచిర్యాల జిల్లా నాయకులు పాయవేని మల్లేష్ యాదవ్ మహేష్ యాదవ్ గోపాల్ నాయకులు పాల్గొన్నారు.

# 5వ తేదీన ఐటీఎఫ్ బోనాల జాతర

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ పట్టణంలో యూట్యూబ్ గూగుల్ తల్లి ఐటీఎఫ్ బోనాల పండగ ఫిబ్రవరి 5వ తేదీన నిర్వహిస్తామని ఫౌండేషన్ సభ్యులు మారం ప్రవీణ్ మహమ్మద్ రఫిక్ రంగు అనిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సత్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత 2 ఏళ్ల క్రితం యూట్యూబ్ గూగుల్ తల్లి తరుపున కళాకారులతో పెద్ద ఎత్తున బోనాల జాతర జరుపు కున్నామని అన్నారు. ఈసారి 5వ తేదీన కూడా రాష్ట్ర వ్యాప్తంగా యూట్యూబ్ కళాకారులు పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. అలాగే యూట్యూబ్ కళాకారులు ఏ కార్యక్రమం చేసిన నేనున్నానంటూ సహాయ సహకారాలు అందిస్తున్న కొండ దేవయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర



అధ్యక్షులు బిసి సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య పొలాస నరేందర్ తోట రాజు ఫోక్ ప్రొడ్యూసర్ అసోసియేషన్ అధ్యక్షులు తొగరి కరుణాకర్ తాండ్రల తిరుపతి తాళ్లపెల్లి నాగరాజు కళాకారులు ఓరుగంటి శేఖర్ స్నేహ శర్మ సోనీ పటేల్ నాగలక్ష్మి గంగ శ్రీకాంత్ కెవి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాడ్వాయిలో పిలుపునిచ్చిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు భాగయ్య

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని తాడువాయి మండలంలో మాదిగలను ప్రతి గ్రామం నుండి మాదిగ బిడ్డలు ప్రతి ఒక్కరు జబ్బుకు దప్పేసుకుని హైదరాబాదుకు లక్ష డబ్బులు విజయవంతం చేయాలని మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ నాయకులు గ్రామ గ్రామం తిరుగుతూ మాదిగలను తరలిస్తున్నారు, ప్రతి గ్రామంలో నుండి రెండు బస్సులు వెళ్లడానికి ఎంతో కృషి చేస్తున్నారు పట్టుదలతో ప్రతి గ్రామం నుంచి రెండు బస్సులు వస్తున్నాయి హలో కామారెడ్డి చలో హైదరాబాద్ శ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ప్రతి గ్రామము నుండి తరలివస్తున్నారు ఈ తరలించే భాగస్వాములైన మాదిగ బిడ్డలు వెళ్లడానికి ఎంతో సంతోషపడుతున్నారు మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ నేషనల్ ప్రెసిడెంట్ బి ఎన్ రమేష్ కుమార్ మాదిగ ఆదేశాల మేరకు ప్రతి గ్రామము నుండి లక్ష డబ్బులు వేయి గొంతులకు ప్రజలను దళిత బిడ్డలు తరలిస్తున్నాం మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరు బాగ య్య మాదిగ జిల్లా అధ్యక్షులు




చిట్యాల సాయన్న మాదిగ తాడ్వాయి మండల్ మన మాదిగలు లక్ష డబ్బులు వేయి గొంతులు వెళ్లడానికి సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఇందులో పుల్లూరి రాజలింగం, మెట్టు రామచంద్రం, మెట్టు ఎర్ర బ్రాజ్, భక్కొల్ల నర్సింలు పుల్లూరి సత్యం, ఈరమ్మొల్ల నర్సింలు,బురుగుపల్లి సుధాకర్, పుల్లూరి స్వామి ,ఎరుకట్ల రవి, నక్క అరవిందు, రేకులపల్లి రాజశేఖర్, పుల్లూరి రాజు, మెట్టు నారాయణ, లక్ష డబ్బులు వేయి గొంతులు సభకు వెళ్తున్నారు .

# నూతన కమిటీని ఎన్నుకున్న మల్లికార్జున కాలనీవాసులు



నాగారం నీలగిరి వార్త ప్రతినిధి జంగిల్ శివకుమార్
నాగారం మల్లికార్జున నగర్ కాలనీవాసులు నూతన కమిటీని ఎన్నుకున్నారు. 5 ఓట్ల మెజారిటీతో వరుసగా 2వ సారీ కూడా అధ్యక్షుడిగా కిస్తిగారి రవిని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా కె.సత్యనారాయణ , ప్రధాన కార్యదర్శి గా సి.హెచ్. మాచార్యని ఎన్నుకున్నారు. ఆర్.కృష్ణ సంయుక్త కార్యదర్శి గా, కోశాధికారి గా డి.కృష్ణ , ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రకాష్ కుమార్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రవి మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి నన్ను రెండవసారి అధ్యక్షునిగా గెలిపించడం సంతోషం అని అందరికీ అందుబాటులో ఉండి కాలనీ వాసుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామని చెప్పారు.


# చలో హైదరాబాద్ ఎస్సీ వర్గీకరణ పోస్టర్‌ను ఆవిష్కరించిన నద్దునూరి రఘు మాదిగ





కూకట్ పల్లి ఫిబ్రవరి 2 నీలగిరి వార్త

ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ల గ్రామంలో చలో హైదరాబాద్ ఎస్సీ వర్గీకరణ కొరకు లక్ష డప్పులు వేల గొంతులు భారీ బహిరంగ సభ లక్షలాదిగా మాదిగలు తరలిరావాలని నీరుకుళ్ళ లో పోస్టర్ ఆవిష్కరించిన ఆత్మకూర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నద్దునూరి రఘు ఈ సందర్భంగా రఘు మాదిగ మాట్లాడుతూ మాదిగల ఆత్మగౌరవం కోసం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగే లక్ష డబ్బులు వేల గొంతుకలు భారీ బహిరంగ సభకు ప్రతి ఒక మాదిగ సోదరులు డబ్బు వేసుకొని సభను జయప్రదం చేయగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఎం ఈ ఎఫ్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు హర్షంస్వామి మాదిగ అంబేద్కర్ యూత్ అధ్యక్షులు హర్షం రాజుకర్ మాదిగ ఉమ్మడి వరంగల్ జిల్లా డప్పు కళాకారుల ప్రధాన కార్యదర్శి హర్షం దశరథం మాదిగ హర్షం స్వామి మాదిగ ఆత్మకూరు మండల కార్యదర్శి హర్షం సాగర్ మాదిగ హర్షం పాపయ్య మాదిగ ఈరెల్లి రాజకుమార్ మాదిగ హర్షం కృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా మేకల రాజకోమురయ్య

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి



ఎల్కతుర్తి మండలం లోని సురారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మారపాక రవీందర్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షునిగా మేకల రాజ కొమురయ్య ఉపాధ్యక్షులుగా మారుపాక సంపత్ మేకల వాసుదేవ్ ప్రధాన కార్యదర్శి మేకల రాజమౌళి కోశాధికారి బుగ్గ రాజేందర్ సహాయ కార్యదర్శులుగా ఈసంపల్లి స్వామి గాజుల చిరంజీవి కార్యవర్గ సభ్యులుగా మేకల స్వామి కల్లూరు అశోక్ మార్పాక ప్రవీణ్ తదితరులను ఎన్నుకున్నారు ఈసందర్భంగా అధ్యక్షులు మేకల రాజ కొమురయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఏడవ తారీకు రోజు జరగబోయే మాదిగల యుద్ధభేరి మహాసభకు గ్రామం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# శ్రీవసంత పంచమి అక్షరాభ్యాసం...

కూకట్ పల్లి ఫిబ్రవరి 2 నీలగిరి వార్త
వసంత పంచమి నాడు అక్షరాభ్యాసం చేయించడం అనేది అనాది కాలంగా ఆచారంగా వస్తూ ఉంది. సాధారణంగా అమ్మ ఆవిర్భావ దినం రోజు విద్య మొదలుపెడితే సకల విద్యలు సులభంగా సుసాధ్యం అవుతాయి అనేది నమ్మకం. యజ్ఞం, పూజలు, అర్చనలు పూర్తి అయిన తరువాత పంతులు తమ చిన్నారిని ఒడిలో కూర్చోబెట్టుకుని పలక మీద బలపంతో ఓం నమ.. శివాయ సిద్ధం నమ.హ. అని రాసి దిద్దిస్తారు.

**అక్షరాభ్యాసం ఎలా చేయాలి......**

విద్య బతుకు తెరువును చూపేది మాత్రమే కాక బతుకు పరమార్థాన్ని తెలిపేది అని కూడా మన పెద్దల అభిప్రాయం. ఈ దృష్టితోనే అక్షరాభ్యాసాన్ని ఒక పవిత్రమైన సంస్కారంగా మనవాళ్లు రూపొందించారు. వసంత పంచమి సందర్భంగా పిల్లలతో తొలిసారి అక్షరాలు దిద్దించడం మన ఆనవాయితీ. పర్వదినాలు అక్షరాభ్యాసానికి అనువైనవి. ముఖ్యంగా విజయదశమీ, శరన్నవరాత్రుల్లో మూలా నక్షత్రం ఉన్న రోజు, శ్రీపంచమి వంటి పర్వదినాలలో ఈ కార్యక్రమం చేయటంవల్ల



ఆ దేవతల ఆశీస్సులూ అనుగ్రహమూ లభించి, విద్యాభివృద్ధికి దోహదం కలిగిస్తుందని మన నమ్మకం.
సర్వసాధారణంగా అక్షరాభ్యాసం ఐదో ఏట చేస్తారు. ఆ వయస్సు వచ్చేసరికి విషయాన్ని గ్రహించి అర్థం చేసుకుని, మనస్సులో నిలుపుకొనే శక్తి విద్యార్థికి లభిస్తుంది. ఈ కాలంలో దేశకాల పరిస్థితులను బట్టి మూడవయేటనే అక్షరాభ్యాసం చేస్తున్నారు. ఉదయం వేళ ఇంట్లోగానీ, దేవాలయంలోగానీ, పాఠశాలలోగానీ, పెద్దలు, గురువుల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించవచ్చు. మన సంప్రదాయంలో విద్యాధిదేవతలు కొందరున్నారు. అక్షరాభ్యాసం నాడు ఆ దేవతలను పూజించి విద్యార్థిచేత అక్షరాలు దిద్దించటం సంప్రదాయం. సకల విఘ్నాలనూ తొలగించే వినాయకుణ్ణి, విద్యల దేవత అయిన సరస్వతీ దేవిని అర్చించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. దక్షిణామూర్తి, దత్తాత్రేయుడు, విష్వక్సేనుడు మొదలైనవారిని విద్యాదేవతలుగా పూజిస్తారు. ఆ తరువాత 'ఓం నమః శివాయః సిద్ధం నమః' అనే అక్షరాలను విద్యార్థిచేత దిద్దిస్తారు. విద్యాధి దేవత సరస్వతి అయినా, జ్ఞానస్వరూపుడు శివుడు కాబట్టి 'నమశ్శివాయ' అక్షరాలు దిద్దడంతో అక్షరాభ్యాసం ప్రారంభమవుతుంది.
విద్యార్థితో తొలి అక్షరాలను బియ్యంపై రాయించే ఆచారం కొన్నిచోట్ల ఉంది. ఆ చిన్నారికి ఎప్పుడూ ధనధాన్యాలు సమృద్ధిగా చేకూరాలని దీవించడమే ఇందులోని అంతరార్థం. అని చెప్పుకోవచ్చు.

# లక్ష డబ్బులు వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- ఫిబ్రవరి 7న జరిగే సాంస్కృతిక ప్రదర్శనకు ప్రతి పల్లె నుండి ఇంటికొక మాదిగ బిడ్డ డబ్బు సంకన వేసుకొని హైదరాబాదు రావాలి.**

**- మాకు సహకరించిన అన్ని కులాలు మతాలు అన్ని రాజకీయ పార్టీల వారికి పేరుపేరునా శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలుపుతున్నాము.**

మద్దిరాల నీలగిరి వార్త ఫిబ్రవరి 3
సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండల కేంద్రం మద్దిరాలలో లక్ష డబ్బులు వేల గొంతులు సన్నాహక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది మండల కేంద్రం మద్దిరాలలో ఏ బి సి డి వర్గీకరణ లక్ష్యంగా మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం మద్దిరాల గ్రామంలో కొడిశాల లింగయ్య అధ్యక్షతన మద్దిరాల మండలంలోని అన్ని గ్రామాల నుండి హైదరాబాదుకు లక్ష డబ్బులు వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మద్దిరాల అంబేద్కర్



చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అలంకరించి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం డప్పుల దరువులతో భారీ ర్యాలీ నిర్వహించి ఏబిసిడి వర్గీకరణ ఆవశ్యకతను తెలియజేశారు ఈ సందర్భంగా మాదిగ కళా మండలి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎర్ర అనుదీప్ బృందం కళాయాత్ర ఉమ్మడి నల్గొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ పాల్వాయి బాలయ్య మాదిగ ఆధ్వర్యంలో మద్దిరాలకు రావడం జరిగినది ఈ సందర్భంగా పాల్వాయి బాలయ్య మాట్లాడుతూ ఫిబ్రవరి 7న జరిగే సాంస్కృతిక ప్రదర్శనకు పల్లె పల్లె నుండి ప్రతి మాదిగ బిడ్డ డబ్బు సంఖకు వేసుకొని హైదరాబాదు రావాలని పిలుపునిచ్చారు మాకు సహకరించిన అన్ని కులాల వారికి ధన్యవాదాలు తెలియజేశారు ప్రతి గ్రామం నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కందుకూరి శ్రీను మండల డప్పు కళాకారుల సంఘం అధ్యక్షులు చుంచు లక్ష్మణ్ జిల్లా నాయకులు కొమ్ము అంజయ్య జిల్లా నాయకులు రాంపాక సత్తయ్య పాల్వాయి అజయ్ వెంకన్న అంజపల్లి వెంకట రాములు నవిల మల్సూర్ నూతనకల్ మండల అధ్యక్షులు గంగాధర్ లక్ష్మణ్ గంట రవిశంకర్ బైండ్ల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు దండే నర్సయ్య మాస్తిన్ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు నాగేల్లి నగేష్ రాంపాక అబ్బయ్య రాంపాక రవి కొడిశాల వెంకన్న రాంపాక వెంకన్న మద్దిరాల మరియు వివిధ గ్రామాల నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు పేదలకు మధ్యతరగతి వేతన జీవులకు ఊరట కలిగించే బడ్జెట్

**ఇది రెవంత్ బడ్జెట్ కాదు ఒక కోడంగల్ నియోజకవర్గానికి 20 వేల డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఇచ్చినట్లు - ఇది కేంద్ర బడ్జెట్ ది మనోరంజక బడ్జెట్**

**గుండెబోయిన నాగమణి**

**ది (మహిళ మోర్చ అధ్యక్షురాలు - మహబూబాబాద్ జిల్లా)**

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త



కేంద్ర ప్రభుత్వం ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా ఉన్నదని,ఈ బడ్జెట్ రైతులకు,పేదలకు, మధ్యతరగతి వేతన జీవులకు ఊరట కలిగించే బడ్జెట్ జన రంజక బడ్జెట్ అని మహబూబాబాద్ జిల్లా మహిళ మోర్చ అధ్యక్షురాలు గుండెబోయిన నాగమణి ప్రశంసించారు. ముఖ్యంగా మధ్యతరగతి వేతన జీవులకు దేశ చరిత్రలో ఎన్నడు లేని విధంగా ఒకే సారి 7లక్షల నుంచి 12 లక్షల వరకు మరియు ఇంటి అద్దెలపై వచ్చే ఆదాయం 2.40లక్షల నుంచి 6లక్షల వరకు పన్ను మినహాయింపు ఇచ్చి పెద్ద ఊరట ఇచ్చారని కోనియాడారు.మేక్ ఇన్ ఇండియా లక్ష్యంగా దిగుమతులపై పన్నులు పెంచి , స్వదేశీ పరిశ్రమల తయారి వస్తువులపై పన్ను తగ్గించటం వల్లన ఆయ పరిశ్రమలు ఉత్పాదకత పెంచే లక్ష్యంతో పనిచేయటం వల్లన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పేరుగుతాయన్ని చెప్పారు.దిని వల్లన ప్రభుత్వానికి 1 లక్ష కోట్లు పన్ను వసులు తగ్గిన, పేద ,మధ్యతరగతి, రైతుల జీవన ప్రమాణాలు పెంచే లక్ష్యంగా ఉన్నదని ప్రశంసించారు. అలాగే గ్రామాల మౌళిక సదుపాయాల కల్పనకు ,గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేశారని .ఇది రెవంత్ బడ్జెట్ కాదు రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలకు 3500 డబుల్ బెడ్ రూం ఇళ్ళు మంజూరు చేస్తే ఒక కోడంగల్ నియోజకవర్గానికి 20 వేల డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఇచ్చినట్లు - ఇది కేంద్ర బడ్జెట్ అని పేద , రైతుల, మధ్య తరగతి వేతన జీవుల మనోరంజక బడ్జెట్ అని ప్రశంసించారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే తెల్లం



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

మండల పరిధిలోని యువత సమన్వయంతో దబ్బనూతుల క్రికెట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం. దుమ్ముగూడెం మండల పరిధిలోని క్రీడాకారులు, యువత సమన్వయంతో ఈరోజు నుండి దబ్బనూతల కేంద్రంగా జరుగుతున్న మండలస్థాయి క్రికెట్ ప్రీమియర్ టోర్నమెంట్'కు కమిటీవారి ఆహ్వానముమేరకు ముఖ్యఅతిథిగా హాజరై టోర్నీని ప్రారంభించిన భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులులి తెల్లం వెంకటరావు. ఈ టోర్నీకి మొదటి బహుమతి %ళి30116రి%ని ఎమ్మెల్యే తెల్లం మరియు రెండోవ బహుమతి%ళి20116రి%ని మంత్రి పొంగులేటి తరపున అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో స్థానిక మండల పార్టీ అధ్యక్షులు, భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ సీతమ్మ , మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మండలస్థాయి క్రీడాకారులు,స్థానిక యువత, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షుడిగా రవీందర్ యాదవ్, ఉపాధ్యక్షులుగా కడారి నటరాజ్**





ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 2:

ఇల్లందు ప్రజా ప్రశ్నించే గొంతుక ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఆదివారం ఎన్నిక స్థానిక ప్రెస్ క్లబ్ నందు నిర్వహించారు. అధ్యక్షుడిగా రవీందర్ యాదవ్ (సాక్షి శ్రీ దినపత్రిక స్టేట్ డైరెక్టర్). ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస చారి( భారత్ టుడే) ఉపాధ్యక్షులుగా కడారి నటరాజ్( నీలగిరి వార్త), ఎస్ శశికుమార్( ప్రజా ప్రతిభ), కార్యదర్శిగా జహారాభి( ప్రజా దర్బార్), సహాయ కార్యదర్శులుగా రాజశేఖర్ (సాక్షి శ్రీ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్), మనోజ్( జనం సాక్షి), ప్రచార కార్యదర్శిగా షేక్ సలీం( దిశ), కోశాధికారిగా కాపు సురేష్ బాబు (నేడు) ప్రెస్ క్లబ్ ఇన్చార్జిగా పబ్బు శివ( ఆవాజ్) లను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా బయ్యారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుమన్ రెడ్డి వ్యవహరించారు సుమన్ రెడ్డి వెంట సీనియర్ జర్నలిస్ట్ ఇంద్రారెడ్డి తోపాటు జర్నలిస్ట్ కపిల్ ఉన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, ఉపాధ్యక్షులు కడారి నటరాజ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

# మరకత శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో వసంత పంచమి వేడుకలు



నీలగిరి వార్త మల్కాజిగిరి

మరకత శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం లో వసంత పంచమి సందర్భంగా ఆలయంలో మూలమంత్ర హోమము, సరస్వతీ దేవి హోమం లో నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. వసంత పంచమి రోజున గణపతిని, సరస్వతి దేవిని ఆరాధించిన చొ జ్ఞాపక శక్తి ఉన్నత విద్య, మేధాశక్తి, ప్రతిభ వృద్ధి కలుగుతుందని తెలియపరిచారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం గావించారు.
ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన సిపిఎం నాయకులు

**సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం.**



ముదిగొండ నీలగిరి వార్త ఫిబ్రవరి 2.

ముదిగొండ.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని,ప్రజా వ్యతిరేక బడ్జెట్ని నిరసిస్తూ సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ముదిగొండ ప్రధాన సెంటర్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ దిష్టిబొమ్మను ఆదివారం దగ్ధం చేశారు.
ఈసందర్భంగా సిపిఐ(ఎం) మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో పేదలు,రైతులు,అసంఘటిత కార్మికులతో పాటు, విద్యా, వైద్య రంగాలలో తీవ్ర నష్టం జరిగిందన్నారు.వివిధ రంగాలకు బడ్జెట్లో నిధులు కేటాయించడం కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని ఆయన విమర్శించారు.ఈబడ్జెట్ కార్పొరేట్ శక్తులు,సంపన్నులు,పెట్టుబడిదారులకు ఊడిగం చేసే విధంగా ఉందని బట్టు పురుషోత్తం ఆరోపించారు.సామాన్య ప్రజల ఆహార భద్రత విధానానికి తగ్గింపులు కనపడుతున్నాయన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల నాయకులు మందరపు వెంకన్న, మంకెన దామోదర్,వేల్పుల భద్రయ్య,కోలేటి ఉపేందర్ రావు ,గ్రామ నాయకులు మెట్టెల సతీష్,బుర్ర ధర్మయ్య, కాంచాని లింగయ్య, రాజు,వెంకటేశ్వర్లు,జాని తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ప్రధమ బొడ్రాయి వార్షికోత్సవ వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వరంగల్ నగరం లోని 42,వ డివిజన్ రంగసాయి పేట రామాలయ దేవస్థానం వద్ద స్థాపించిన బొడ్రాయి ప్రధమ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం రెండవ రోజు కార్యక్రమములో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. రామాలయ భజన మండలి, రిషి నందు ట్రస్ట్ కొల్లూరు యోగానంద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఆదివారం మొదట ఉదయ%శ్రీ% బొడ్రాయి మూర్తులకు శ్రీ సాయి నగర్ కాలనీ వాసులు, తెలంగాణ కాలనీవాసులు, రామాలయ ప్రాంత ప్రజలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. కార్యక్రమాల్లో భాగంగా మధ్యాహ్నం దుపకుంట కు చెందిన బైండ్ల కులస్తులు బొడ్రాయి ముందు బలి ధారణ కోసం పట్నం వేసి పూజలు నిర్వహించి అనంతరం మారపాక శ్రీను బృందం ఆలపించిన అమ్మవారి పాటలు, భక్తిశ్రద్ధలతో భక్తులు తిలకించారు. అనంతరం కార్యక్రమం లో పోతురాజు కుమారస్వామి మేకపిల్లకు గావు పెట్టి అమ్మవారి కీ సమర్పించి భక్తులకు రక్త తిలకం దిద్ది ఆశీర్వదించారు.
బొడ్రాయి కీ గౌడ కులస్తులు బుక్క శీను, సుమన్ కల్లు ఘటం అందించారు. వీరితో పాటు కుమ్మరి కులస్తులు మొదట బోనాలను బొడ్రాయి దేవతలకు రవి,కుమార్ ఆవునూరి సుధాకర్ ఆధ్వర్యంలో బొడ్రాయి దేవతలకు బోనాలను సమర్పించారు.కురుమ కులస్తులు నంద రాము, పరమేష్, గొంగళ్ళు తో రాగా , సగర కులస్తులు సోమ అనిల్, మనోహర్, సత్యం, జిలకర శ్రీను, ఎలమకంటి రాంచందర్, తదితరులు ఈ రెండు రోజుల కార్యక్రమాలు రామాలయ భజన మండలి రిషి నందా ట్రస్ట్ కొల్లూరి యోగానంద్ ఆధ్వర్యంలోబొడ్రాయి కార్యక్రమం అంగరంగ వైభవంగా కనుల పండుగ నిర్వహించారు. ఈ రెండు రోజుల కార్యక్రమాలకు సహకారం అందించిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**నెక్కొండలో పలు ప్రభుత్వ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల, ప్రభుత్వ పోస్ట్ మెట్రిక్ ఎస్సి బాలుర వసతి గృహం, పోస్ట్ మాట్రిక్ బాలికల వసతి గృహం, పెద్ద కొర్పోల్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కెజిబివి) లను కలెక్టర్ డాక్టర్ సత్య శారద, స్థానిక తహశీల్దార్ రాజ్ కుమార్, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ లతో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో రిజిస్టర్లు, వంట గదిని, డైనింగ్ హాల్ ను, స్టోర్ రూమ్ లలో సరకులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి,నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మెనూను కచ్చితంగా అమలు చేయాలని, భోజనం తయారు కోసం నాణ్యమైన వస్తువులను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ ,కేర్ టేకర్ లు భోజనం వండే సమయాలలో, విద్యార్థులు భోజనం చేసే సమయాలలో కిచెన్ షెడ్, డైనింగ్ హాల్ లలో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం కోసం తయారు చేసిన వంట పదార్థాలను కలెక్టర్ పరిశీలించారు. వంట వండే సిబ్బంది చూసి శుభ్రతతో ఉండాలని సూచించారు. డైనింగ్ హాల్ , కిచెన్ షెడ్ పరిశుభ్రత పాటించాలని లేనిచో కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.పోస్ట్ మెట్రిక్ ఎస్సి బాలుర వసతిగృహంలో విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. వసతి.గృహాల్లో ఫిర్యాదుల పెట్టెలను కలెక్టర్ స్వయంగా తెరచి ఫిర్యాదులను పరిశీలించారు. ఏ సమస్య ఉన్నను నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని, సదు పాయల, విద్యా పరంగా కూడా సూచనలు చేయవచ్చని కలెక్టర్ విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్ళు, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల పోషకుల మరియు పూర్వ విద్యార్థుల సమావేశం

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త



పట్టణంలోని కూనవరం రోడ్డులో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ నందు ఈరోజు పూర్వ విద్యార్థులు వారి తల్లిదండ్రులతో సమావేశం జరిగినది. ఈ సమావేశంలో 30 మంది పూర్వ విద్యార్థులు 40 మంది పోషకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా %వా% 2 టెక్ సాఫ్ట్వేర్ కంపెనీ అమెరికా మరియు హైదరాబాద్ చెందిన సీఈఓ వీర్లపాటి దయాకర్ పాల్గొన్నారు. వీరు పాఠశాలకు గత రెండు సంవత్సరాల నుండి విశేషంగా ఆర్థిక సహకారం అందిస్తూ మారుమూల గిరిజన ప్రాంతాలలో విద్యార్థులు పట్టణ మరియు నగర వాసులతో పోటీ పడే స్థాయికి ఎదగాలని కోరారు. 30 మంది విద్యార్థులను చదివించేందుకు పాఠశాలకు గత రెండు సంవత్సరాల నుండి 10 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తూ, పాఠశాలలో చదువుతున్న వందమంది విద్యార్థులకు అవసరమైన నాణ్యమైన బియ్యం అందిస్తూ విద్యార్థుల ఆరోగ్య అభివృద్ధికి తోడ్పడుతున్నారు. కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం,లెబరేటరీ, మినరల్ వాటర్ ప్లాంట్, సోలార్ విద్యుత్ మొదలైనవి ఏర్పాటు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులని ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలను సకాలంలో బడికి పంపాలని సంక్రాంతి సెలవులు మరియు దసరా సెలవులు అనంతరం బడికి వెంటనే పంపాలని మీ పిల్లల విద్యాభివృద్ధికి ఆటంకం కలవకుండా చూడాలని కోరారు. శ్రీ సరస్వతి విద్యావేత్త తెలంగాణ కార్యదర్శి శ్రీ పతకమూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యా సేవలో శ్రీ సరస్వతి శిశు మందిరాలు చేస్తున్న కృషిని వివరించారు. తెలంగాణ ప్రాంతం అకడమిక్ ఇంచార్జ్ నల్లాని చక్రవర్తుల కృష్ణమాచార్యులు, వరంగల్ ఖమ్మం విభాగ్ ఎకడమిక్ ఇంచార్జ్ చింతకింది కృష్ణమూర్తి, తదితర పెద్దలు పాల్గొన్నారు. పాఠశాల ప్రధాన చార్యులు ఎన్ సి హెచ్ గీత మాట్లాడుతూ తమ పిల్లల అభివృద్ధికి తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం నిర్వహించే సమావేశాలకు విధిగా హాజరై సలహాలు, సూచనలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన నాటికలు, నృత్య గీతాలు అందర్నీ అలరించాయి.ఈ కార్యక్రమంలో హితయికులు, సేవా భారతి భద్రాచలం లైన్స్ క్లబ్ అధ్యక్షులు రామలింగేశ్వర రావు, ఆవుల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది

**డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఎన్నికల అబ్జర్వర్**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఢిల్లీలోని సీమపురి అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి రాజేష్ లిలోటియా గారి తరపున నియోజకవర్గ ఎన్నికల అబ్జర్వర్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ వివిధ రాష్ట్రాల నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు . డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ దేశ రాజధాని అయిన ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ హయాంలో అభివృద్ధి చెందిందని తరువాత వచ్చిన ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధి కుంటుబడిందని రామకృష్ణ అన్నారు. బిజెపి ఆపులను వ్యతిరేకిస్తున్న ప్రజలు గల్లి గల్లి లో కాంగ్రెస్కు పట్టం కడుతున్నారు. మహిళలు విద్యార్థులు సీనియర్ సిటిజన్స్ పదవీ విరమణ చెందిన ఉద్యోగులు ప్రతి ఒక్కరు కూడా జాతీయ అధ్యక్షులు ఖర్గే ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరుస్తున్నారు. ఢిల్లీలో తప్పకుండా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని డాక్టర్ రామకృష్ణ ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రతినిధులతో పాటు వివిధ రాష్ట్రాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రిజిస్టార్‌ను సత్కరించిన బి.ఎల్. ఐసి విద్యార్థులు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కాకతీయ విశ్వవిద్యాలయం నూతనంగా ఎన్నికైన రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రంని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన బి.ఎల్.ఐసీ విద్యార్థులు. ఈ కార్యక్రమంలో ప్రో. అంజయ్య గారితో పాటు విద్యార్థులు ప్రవీణ్ , రాజేష్ , రంజిత్ , నరసింహ , డానియల్ , తిరుపతి , స్నేహ , నీరజ , అఖిల , నందిని , స్పందన , అనిత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునరుద్ధన పూజాధికాలు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆదివారం ఉదయం 11 గంటలు స్థానిక నర్సంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆలయ పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆలయ ప్రాంగణంలో కూర్మ యంత్ర శంకు పూజలు జపములు ప్రారంభం అయ్యాయి, అధ్యక్షులు శ్రీ ఎర్ర జగన్మోహన్ రెడ్డి ఉపాధ్యక్షులు దుబ్బా రమేష్ కార్యదర్శి వేమిశెట్టి శ్రీనివాస్ సభ్యులు చింతల నిరంజన్ రామగొని సుధాకర్ వీరమనేని వెంకటేశ్వరరావు, పట్టణ ప్రముఖులు పెండెం రామానంథ్, మెరుగు లక్ష్మణ్ బాబు పాలాయి రవి మరియు ప్రముఖులు పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమమును అర్చకులు కృష్ణమాచార్యులు వెంకటాచార్యులు మాధవాచార్యులు రామానుజాచార్యులు ఆదిత్యాచార్య,లు శేషా చార్యులు వెంకట నరసింహాచార్యులు శ్రీకర్, రంగనాథ స్వామి పూజా కార్యక్రమం నిర్విఘ్నంగా వైభవోపేతంగా జరిపించారు. తేదీ 07.2.2025 శుక్రవారం రోజున ఉదయం 11:26 నిమిషాలకు ముగ్గు పోయుట కూర్మ యంత్ర ప్రతిష్ట శంకు ప్రతిష్టలకు ప్రధాన అర్చకులు వెంకటాచార్యులు ముహూర్తం నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి భక్తులందరూ విచ్చేసి వాస్తు పూజలో పాల్గొని నవధాన్యాలు ముత్యం పగడం బంగారం భక్తితో ఆధ్యాత్మిక భజనలు పారాయణాలు చేసి సమర్పించి భగవత్ కృపకు పాత్రులు కావాలని అధ్యక్షులు కోరుచున్నాము.

# కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన బిసి నేతగా పరక పల్లి శ్రీనివాస్

**జెడ్పిటిసి రేసులో అవకాశం కోసం పరికపల్లి ప్రయత్నాలు**

**జడ్పిటిసి టిక్కెట్ పరిక పల్లికి ఇవ్వాల్సిందే**

**పలుకుల సంఘాలు డిమాండ్**

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 2

బీసీ నేతగా మండలంలోనిపలుసేవ కార్యక్రమాలల్లో సురుకుగా పాల్గొంటు బీసీ నేతగా ఎదిగిన నేతపరకపల్లి శ్రీనుకు అవకాశం ఇవ్వాలని పలు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి గ్రామ గ్రామాన తన సేవలు గుర్తుండి పోయేలా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ తను ఉన్నంతలోనే ఎంతోమందికి సాయం సహకారాలు అందిస్తూ ముందుకు నడుస్తున్న మా ప్రియతమ నేత పరకపల్లి శ్రీనివాస్ కు జడ్పిటిసి ఇక్కట్టు వచ్చేంతవరకు కలిసికట్టుగా పోరాడుతామని పలు కుల సంఘాల నేతలు ప్రతిజ్ఞ చేస్తున్నారు ఖమ్మం కొ ని జర్ల మండలం బీసీ నేతకుఅవకాశమివ్వాలని అధికార పార్టీలో జెడ్పిటిసి టికెట్ల కోసం జరిగే ముమ్మర పోటీలో భాగంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నేత, కొనిజర్ల మండల పెద్దమనగాల గ్రామ మాజీ సర్పంచ్, బీసీ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ అవకాశం కై ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది.త్వరలో జరగనున్న జెడ్పిటిసి ఎన్నికలలో తనకు ఈసారి అవకాశం కోసం ఆయన అధి నాయకత్వం వద్ద పావులు కదువుతున్నట్లు సమాచారం... అందుకు ఇదే అవకాశమని త్వరలో జరగబోయే జెడ్పిటిసి స్థానాలపై పార్టీలో ఉన్న పలువురు సీనియర్ నేతలు సైతం ఆశలు పెట్టుకున్నట్లు తెలిసింది వాటిపై హస్తం పార్టీ సీనియర్ నేతలు, మేధావులు సైతం తీవ్రంగా ప్రయత్నాలు చేయడంలో నిమగ్నమయ్యారు.
జెడ్పిటిసి ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్ కూడా జారీకానున్నది. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నేత, పెద్దమునగాల గ్రామ మాజీ సర్పంచ్, పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ కొనిజర్ల జెడ్పిటిసి సీటుకై ఈసారి గట్టి పట్టుదలతో ఉన్నట్లు సమాచారం.అంకిత భావమే అర్హత పార్టీపట్ల ఉన్న విధేయత, భక్తి, అంకితభావమే అర్హతగా భావించి సంతృప్తిగా ఉన్న తనకు



జెడ్పిటిసిగా అవకాశం కలిగించాలని బీసీ నేత అధిష్టానం పై ఒత్తిడి తెస్తున్నట్లు తెలిసింది..అందుకు బీసీ సంఘాలు కూడా ఆయన పక్షాన ప్రభుత్వాన్ని తీవ్రంగా డిమాండ్ చేస్తున్నాయి.. గతంలో గ్రామ పంచాయతీ ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో పెద్ద మునగాల గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గెలిసి . కష్ట కాలంలో పార్టీని పట్టుకొని ఉన్న నేతగా అధిష్టానం వద్ద సైతం పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ కు మంచి పేరే ఉన్నట్లు తెలిసింది జెడ్పిటిసి స్థానం కోసం పరికపల్లి కి ఇది బాగానే కలిసి వస్తుందని తెలుస్తుంది..

# నేలకొండపల్లిలోని భక్తరామదాసు ధ్యానమందిరంలో జరిగిన భక్త రామదాసు జయంతి ఉత్సవాలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 2

ఘన స్వాగతం పలికిన ఉత్సవ నిర్వాహకులు

భక్త రామదాసు విగ్రహానికి పూలమాల వేసి.... శ్రీ సీతారామ చంద్రస్వామి స్వామి వార్లకు ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొంగులేటి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తరామదాసు రాముల వారి కోసం అనేక కష్టాలు పడి భద్రాచలంలో రామాలయం నిర్మించారు. అలాంటి భక్త రామదాసు మన ప్రాంతంలో పుట్టడం మన అదృష్టం. ప్రతి సంవత్సరం రామదాసు జన్మస్థలం నేలకొండపల్లిలో జయంతి ఉత్సవాలను నిర్వాహకులు అత్యంత ఘనంగా జరుపుతున్నారు. అతి త్వరలోనే ప్రభుత్వం తరుపున రూ. 2.65 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించి ధ్యాన మందిరం అభివృద్ధికి కావాల్సిన అన్ని సదుపాయాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇస్తున్నాను .ప్రతీ ఒక్కరూ గుర్తు పెట్టుకునేలా రామదాసు మందిరాన్ని అభివృద్ధి చేస్తాం.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం

**న్యాయవాద సమస్యలు పరిష్కరిస్తా**

**త్వరలో న్యాయవాద రక్షణ చట్టం**

**అతి త్వరలోనే నూతన లీగల్ సెల్ కమిటీ నియామకం**

**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్**



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 2

ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ మాట్లాడుతూ న్యాయవాద సమస్యలే ప్రధాన ఎజెండాగా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కృషి చేస్తుందని , ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న న్యాయవాదుల చిరకాల ఆకాంక్ష న్యాయవాద రక్షణ చట్టం త్వరలో ఆమోదం పొందుతుందని, ప్రభుత్వం ద్వారా నియామకం కానున్న అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, వివిధ పోస్టులను స్థానిక మంత్రుల సహకారంతో త్వరలోనే భర్తీ చేస్తామని, న్యాయవాదులకు ప్రస్తుతం ఉన్న హెల్త్ ఇన్సూరెన్స్ రెండు లక్షల నుండి 5 లక్షల వరకు పెంచేందుకు కృషి చేస్తానని, ప్రస్తుతం తెలంగాణ బార్ కౌన్సిల్ ఇస్తున్న డెత్ బెన్ఫిట్ నాలుగు లక్షల నుండి 10 లక్షలకు పెంచేందుకు కృషి చేస్తామని, 41 సి ఆర్ పి సి సవరణలు తీసుకువచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని, అర్హులైన న్యాయవాదులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తామని, యువ న్యాయవాదులకు ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామన్నారు. గత ఆరు నెలల క్రితమే ఖమ్మం జిల్లాలో ఉన్న కాంగ్రెస్ లీగల్ సెల్ కమిటీ రద్దయిందని, త్వరలోనే భారీ ఎత్తున న్యాయవాదులతో సమావేశం ఏర్పాటు చేసి కొత్త కమిటీని ప్రకటిస్తామన్నారు. న్యాయవాద సమస్యలే ప్రధాన ఎజెండాగా పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందన్నారు. ఈ పాత్రికేయ సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ కన్వీనర్ సింగం జనార్ధన్, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మలీదు నాగేశ్వరరావు, రావూరి నరసింహారావు , సీనియర్ న్యాయవాది బత్తుల బసవ పున్నయ్య, మాజీ బార్ అసోసియేషన్ సెక్రెటరీ మన్నెపల్లి బసవయ్య, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ కండే వెంకటేశ్వర్లు, ట్రెజరర్ ఇజ్జగాని శ్రీనివాసరావు, లైబ్రరీ కార్యదర్శి గోపి , సీనియర్ న్యాయవాది గోవిందరావు, ఆవుల అనురాధ, వెంకట్ నారాయణ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డోన్వాత్ వెంకీయ నాయక్, మోజెస్ క్రిస్టఫర్, పంబ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణపై మహా వివక్ష

**రాజకీయ వాంచతో అంకెల గారడీ సిపిఐ నేత బాగం**

**సిపిఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం**



ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరో ఫిబ్రవరి 2 :

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణపై మహా వివక్ష ప్రదర్శించారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. రాజకీయ వాంచతోనే బిజెపి దాని మిత్రపక్షాలు ఏలుబడిలో ఉన్న రాష్ట్రాలకు పెద్దపీట వేశారని భారతదేశ చరిత్రలో ఇంతటి రాజకీయ వివక్ష -ప్రదర్శించిన బడ్జెట్ మరొకటి లేదని ఆయన అభివర్ణించారు. కేంద్ర బడ్జెట్ను నిరసిస్తూ సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక బైపాస్ రోడ్డులో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సిపిఐ కార్యాలయం నుండి ప్రదర్శనగా వెళ్లి బైపాస్ రోడ్డులో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణకు కనీసం ఒక ప్రాజెక్టు కూడా కేటాయించకపోగా కనీస ప్రతిపాదన చేయలేదని ఆయన తెలిపారు. కేవలం సంపన్న వర్గాలకు మాత్రమే మేలు చేసే ఈ బడ్జెట్ను సిపిఐ పూర్తిగా -వ్యతిరేకిస్తుందని హేమంతరావు తెలిపారు. భారతదేశ రైతాంగం కిసాన్ సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో చారిత్రాత్మక -పోరాటం వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధరను కల్పించాలని చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం రైతాంగ డిమాండ్లను పూర్తిగా విస్మరించిందన్నారు. వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోతుంటే దానిని పట్టించుకోక పోగా కార్పొరేట్ శక్తులకు మేలు చేసేవిధంగా బడ్జెట్లో అంకెలను పొందుపర్చారని ఆయన తెలిపారు. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ భవిష్యత్తులో దేశాన్ని రుణ భారత్గా మార్చే ప్రమాదం ఉందని సుమారు 13.65 -లక్షల కోట్ల రూపాయల లోటును ఎలా భర్తీ చేస్తారని ఆయన ప్రశ్నించారు. విద్యా, వైద్య రంగాలను విస్మరించారని ధరల నియంత్రణపై ఊసెత్తలేదని బడ్జెట్లో అంకెలు చూస్తుంటే మోడీ సర్కార్ కార్పొరేట్లు, సంపన్నుల చేతుల్లో బంధీగా మారిందని అవగతమవుతుందని ఈ బడ్జెట్ను వ్యతిరేకించి భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, ప్రజా సంఘాల నాయకులు గాదె లక్ష్మి నారాయణ, తాటి నిర్మల, ఇటికాల -రామకృష్ణ, ఎస్కె సైదా తదితరులు పాల్గొన్నారు.

# యామ్స్ పెన్ దినపత్రిక నూతన క్యాలెండర్ (2025) ఆవిష్కరణ

**కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ వి రామచంద్రం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రతి అక్షరం ప్రజా సమస్యల పరిష్కార కోసమే యామ్స్ పెన్ ఎడిటర్ యాంసాని శ్రీనివాస్. 39 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం.. నిష్పక్షపాతి,నిబద్ధతకు నిలువెత్తు సాక్షం.. ఒకేసారి తెలుగు ఇంగ్లీషులో క్యాలెండర్ ఆవిష్కరణ అభినందనీయం.

యాంసాని శ్రీనివాస్ను అభినందించిన కే యూ రిజిస్టరర్ వి రాంచంద్రం పత్రికా రంగంలో 39 సంవత్స రాల సుదీర్ఘ అనుభవం కలిగిన సీనియర్ జర్నలిస్ట్ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ యాంసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన దినపత్రిక యామ్స్ పెన్ తెలుగు,ఇంగ్లీష్ భాషలలో రూపుదిద్దుకున్న సందర్భంగా దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ వి రామ చంద్రం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వి రామచంద్రం మాట్లాడుతూ..,జర్నలిస్టు వృత్తిలో సుదీర్ఘ అనుభవం కలిగిన యాంసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూపు దిద్దుకుంటున్న యమ్స్ పెన్ దినపత్రిక ఏకకాలంలో తెలుగు ఇంగ్లీష్ భాషలలో రావడం సంతోష దాయకమన్నారు అనతి కాలంలోనే ప్రజాదారణ పొంది అంచలంచెలుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు.

అనంతరం ఎన్ ఎస్ రావు మాట్లాడుతూ యాంసాని శ్రీనివాస్ సారథ్యంలో ఏకకాలంలో తెలుగు ఇంగ్లీషులో వెలుపడుతున్న దినపత్రిక ప్రజల ముందుకు రావడం సంతోషకర విషయం అన్నారు. పోటీ ప్రపంచంలో శాస్త్ర సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందుతున్న తరుణంలో పత్రికా రంగం ఎంతో విస్తరించిందన్నారు. ఈ సందర్భంగా యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

పులి శరత్ కుమార్ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల సమస్యలకు పూర్తిస్థాయిలో పరిష్కారం లభించకపోవడం తద్వారా వివిధ దశల్లో తిరిగి ఉత్పన్నం కావడం శోచనీయం అలాంటి సందర్భంలో పత్రికల ద్వారా ప్రచురితమయ్యే అన్ని రకాల సమస్యలను ప్రభుత్వము ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. యామ్స్ పెన్ దినపత్రిక నిబద్ధత కలిగిన విలేకరులతో ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తారని,ప్రజా సమస్యలను వెలికి తీసి పరిష్కరించే దిశగా పనిచేస్తారని యాప్స్ పెన్ యాజమాన్యం ధీమా వ్యక్తం చేశారు. అనంతరం పలువురు జర్నలిస్టులు యామ్స్ పెన్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఎన్ ఎస్ రావు,పులి శరత్ కుమార్,బేర రాజేందర్, రడపాక ప్రదీప్,జంజిరాల శ్రీధర్ సీనియర్ జర్నలిస్టులు యామ్స్ పెన్ అసోసియేట్ ఎడిటర్ కొత్తపల్లి రమేష్,హన్మకొండ రిపోర్టర్లు సమ్మాలాల్ సిద్ధూ,చింత పట్ల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహానికి కొత్త ఊపిరి మళ్లీ బాల్యంలోకి ప్రయాణం

**మూడు దశాబ్దాల తర్వాత విద్యార్థుల సందడి**

**తనికెళ్లలో మధుర జ్ఞాపకాల సమ్మేళనం**

**- ఆట, పాటలతో మురిసిపోయిన పూర్వ విద్యార్థుల- హృదయాన్ని తడిపిన వీడ్కోలు**

**మళ్లీ కలుద్దాం" అనుకుంటూ విద్యార్థుల వీడ్కోలు**



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరోఫిబ్రవరి 2.

జీవితంలో కొన్ని మధుర జ్ఞాపకాలు మనసులో చిరస్థాయిగా నిలిచిపోతాయి. సమయంతో పాటు మారిపోయిన మనుషులు, స్థలాలు, బాధ్యతల మధ్య బాల్యం నాటి మిత్రులను కలుసుకోవడం ఓ అనిర్వచనీయ అనుభూతి. ఈ తరహా అపురూపమైన సంఘటన తనికెళ్లలో 1991-92 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థుల సమ్మేళనంగా మారింది.

**మళ్లీ బాల్యంలోకి ప్రయాణం**

ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం, తనికెళ్లలో ఒకే తరగతిలో చదివిన 50 మంది విద్యార్థులు మూడు దశాబ్దాల విరామం తర్వాత ఒకే వేదికపై కలుసుకున్నారు. హైదరాబాద్, బెంగళూరు, ఖమ్మం, మహబూబాబాద్, తిరువూరు, అమ్మ పాలెం, తనికెళ్ల వంటి వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన ఈ విద్యార్థుల హృదయాలు మళ్లీ బాల్యం వైపు పయనించాయి. పాఠశాల ప్రాంగణంలో అడుగుపెట్టగానే మూడున్నర దశాబ్దాల కిందటి జ్ఞాపకాలు ఒక్కసారిగా కళ్లముందు మెదిలాయి. గడియారం ఒక్కసారిగా గతాన్ని తట్టి లేపినట్లు, నాటి రోజులు మళ్లీ జీవం పోసుకున్నట్లుగా అనిపించింది.

**గురువులను కలిసిన మధురక్షణాలు**

అప్పట్లో విద్యాబోధనతోపాటు మార్గనిర్దేశం చేసిన గురువులను మళ్లీ కలుసుకోవడం విద్యార్థులకు అపూర్వమైన అనుభూతినిచ్చింది. గురువులైన చుంచు.విజయలక్ష్మి, అరవండి. విజయశ్రీ, కనపర్తి వెంకటేశ్వర్లు, మద్దిరెడ్డి. చెన్నారెడ్డి లను ఘనంగా సత్కరించారు. "మీరు మేము సాధించిన విజయాలకు మూలసూత్రం," అంటూ విద్యార్థులు గురువులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

గురువులు మాట్లాడుతూ, విద్యార్థులందరూ భవిష్యత్తులో మరింతగా ఎదగాలని, సమాజానికి ఉపయోగపడే విధంగా తమ జీవన మార్గాన్ని తీర్చిదిద్దుకోవాలని సూచించారు. "మీరు ఎక్కడ ఉన్నా మంచిగా ఉండాలి, నిబద్ధతతో ముందుకు సాగాలి," అని ఆశీర్వచనాలు అందించారు.

**జ్ఞాపకాల తడిముడు - భావోద్వేగ సంభాషణలు**

సమ్మేళనంలో హాజరైన ప్రతి విద్యార్థి తన అనుభవాలను పంచుకుంటూ, బాల్యంలో జరిగిన సంఘటనలను మళ్లీ తలచుకుంటూ ఆనందానికి లోనయ్యాడు. చిలిపి చేష్టలు, క్లాస్ రూమ్ లో జరిగిన సరదా సంఘటనలు, శిక్షలు, మిత్రుల మధ్య జరిగిన చిన్న చిన్న మనస్పర్థలు %-% ఇవన్నీ మళ్లీ హాస్యభరితంగా చర్చకు వచ్చాయి.

పూర్వ విద్యార్థులు గుంపులుగా చేరి తమ మిత్రబంధాన్ని మరింతగా పెంచుకునేలా, ఒక్కొక్కరికి తెలియని సంగతులను ఇతరుల నుంచి తెలుసుకుంటూ, ఈ సమ్మేళనాన్ని మరింత మధురంగా మలచుకున్నారు.

**సందడిగా ఆటలు, పాటలు**

ఈ కార్యక్రమంలో విద్యార్థులు చిన్న చిన్న ఆటలు ఆడి తమ చిన్నతనాన్ని మళ్లీ తలచుకున్నారు. పాత పాటలు పాడుతూ, నాటకాలుగా %వఖుష్% చేస్తూ నవ్వులతో ప్రాంగణాన్ని మార్మోగించారు. సమ్మేళనాన్ని మరింత ఉల్లాసంగా మార్చేందుకు అనేక వినోద కార్యక్రమాలు నిర్వహించారు. గురువులు కూడా విద్యార్థులతో కలిసి కొన్ని సరదా క్షణాలు గడిపారు. నాటి పాఠశాల రోజుల్లో గురువులుగా మందలించిన వారు, ఇప్పుడు విద్యార్థులతో సరదాగా పాల్గొనడం అందరిని ఆకట్టుకుంది.

**భోజన విందు - అనుబంధాలకు మరో రూపం**

ఆత్మీయ సమ్మేళనం అనంతరం విద్యార్థులు కలిసి భోజనం చేశారు. భోజన సమయంలో కూడా పాత ముచ్చట్లు పంచుకుంటూ, పరస్పరం ఆదరణను వ్యక్తపరుస్తూ, తృప్తిగా సమయాన్ని గడిపారు. "ఇలా మళ్లీ కలుసుకోవడం ఎంతో ఆనందాన్ని ఇస్తోంది," అని ప్రతి ఒక్కరూ అభిప్రాయపడ్డారు.

**గురువులకు ఘన సన్మానం**

ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ గురువులను ఘనంగా సత్కరించారు. గురువులు విద్యార్థులను చూసి ఆనందంతోకళ్లు చెమ్మగిలిపోయేలా మారారు. "మీరు మమ్మల్ని మర్చిపోకుండా గుర్తు పెట్టుకోవడం మాకు చాలా సంతోషంగా ఉంది," అని భావోద్వేగంగా మాట్లాడారు. విద్యార్థుల విజయాలు తమకు గర్వకారణమని అభిప్రాయపడ్డారు.

**విడిపోవాల్సిన క్షణం -హృదయాన్ని తడిపిన అనుభవం**

సాయంత్రం అయ్యేసరికి మళ్లీ విడిపోవాల్సిన సమయం దగ్గర పడింది. ఒక్కొక్కరు తమ తమ గమ్యస్థానాల వైపు బయలు దేరాల్సి వచ్చింది. కానీ ఈ రోజు నాటి జ్ఞాపకాలను తిరిగి తీసుకొచ్చిన మధుర ఘట్టంగా అందరి జీవితాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందనే నమ్మకంతో, మరింత అనుబంధంతో వీడ్కోలు తీసుకున్నారు.

**కార్యక్రమం నిర్వాకులు.**

కార్యక్రమ నిర్వాహకులు పెదమల్ల విద్యాసాగర్, పెదమల్ల వెంకటేశ్వర్లు, లేడిబొయిన మంగపతి, కాంసాని నాగేశ్వరరావు, బండి లక్ష్మీనారాయణ, యాస సరస్వతి, రేవతి, శ్రీలత,సిరియాల, సత్యనారాయణ, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సీతరాజు, రమేష్, జగదీష్ తదితరులు ఉన్నారు.

"ఇకముందు ప్రతీ ఏడాదీ ఈ విధంగా కలుద్దాం," అని ఒకరి నొకరు మాట ఇచ్చుకున్నారు. స్నేహం కాలంతో మారదని, ఎప్పటికీ అమరంగా నిలిచిపోతుందని ఈ సమ్మేళనం మరోసారి రుజువు చేసింది. కొందరి కోసం కాలం వేచిచూడదు, కానీ కొందరి కోసం కాలం కూడా తగ్గిపోవాలి. ఈ ఆత్మీయ సమ్మేళనం అలాంటి చిరస్మరణీయ ఘట్టంగా 50 మంది పూర్వ విద్యార్థుల జీవితాల్లో నిలిచిపోతుంది. స్నేహానంద సందడి నిండిన ఈ కలయిక, భావోద్వేగాలతో కూడిన ఈ జ్ఞాపకాలు భవిష్యత్తుకు ప్రేరణగా మారుతాయి.

# అతి త్వరలోనే గ్రామ పంచాయితీ మున్సిపల్ ఎన్నికలు

**కార్యకర్తలంతా సిద్ధంగా ఉండాలి**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**పంచాయితీ ఎన్నికల నోటిఫికేషన్ పై కీలక అప్డేట్!**

**నేడు కులగణన పై కమిషన్ కేబినెట్ సబ్ కమిటీకి నివేదిక అందజేత**

చెన్నూరి అన్వేషి, బ్యూరో ఛీఫ్ నీలగిరివార్త

అతి త్వరలోనే పంచాయితీ మున్సిపల్ ఎన్నికలు రానున్నాయి.. అంతా సిద్ధంగా ఉండాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈనెల 15లోపు స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ రానున్నట్లు ఆయన కీలక ప్రకటన చేశారు. ఇదిరమ్మ ఇళ్ళలబ్దిదారులు అందరికీ ఇస్తామని మంత్రి తెలిపారు. అలాగే రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అర్హులకు అందజేస్తామని అన్నారు. కొత్త రేషన్ కార్డులు పంచాయితీ ఎన్నికల లోపు అర్హత కలిగిన కుటుంబాలకు ఇస్తామని పేర్కొన్నారు. విపక్షాలు ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని, క్షేత్రస్థాయిలోకి వెళ్ళి ఎంక్వైరీ చేసుకోవాలని సూచించారు కాగా తెలంగాణలో కులగణన సర్వే, రిజర్వేషన్ల అంశంపై కీలక అడుగులు పడుతున్నాయి. నేడు కులగణన పై కమిషన్ కేబినెట్ సబ్ కమిటీకి తన నివేదిక అందజేసింది. దానిని త్వరలో సిఎం రేవంత్ రెడ్డి కి అందజేసి నిర్ణయం తీసుకోనున్నారు అలాగే రిజర్వేషన్ల అంశం కూడా మరి కొద్దిరోజుల్లోనే కొలిక్కి రానుంది. రిజర్వేషన్ల వర్గీకరణ అంశం పూర్తయిన తర్వాత ఏ క్షణాన అయినా స్థానిక సంస్థలకు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. మంత్రి పొంగులేటి వ్యాఖ్యల నేపథ్యంలో ఈ నెల 15 లోపు రిజర్వేషన్ల వర్గీకరణ అంశం పూర్తి కానున్నట్టు తెలుస్తోంది. అదే జరిగితే రాష్ట్రంలో మరో ఎన్నికల సమరానికి సిద్ధం కానున్నాయి కీలక పార్టీలు. అయితే తాము పాలనలోకి వచ్చిన ఏడాదిలోనే సాధించిన విజయాలు, చేసిన అభివృద్ధి పనులతో ప్రజల్లోకి వెళ్లాలని, అధికార కాంగ్రెస్ పార్టీ చూస్తుంటే ప్రభుత్వ వైఫల్యాలు, నెరవేర్చని ఎన్నికల హామీల అంశాలను ప్రజల్లోకి తీసుకు పోయి ఓట్లు సాధించాలని ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్,బీజేపీ పార్టీలు చూస్తున్నాయి.

